


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 14-08-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 213 పేజీలు : 4 వెల : రూ 2-00

PUBLISHED : NIZAMABAD WEDNESDAY 14 AUGUST 2024 EDITOR : BYAGAL SRINIVAS VOLUME : 06 ISSUE : 213 PAGES : 4 Rs : 2.00

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి

### టెక్నాలజీ సాయంతో గుర్తించి ఆస్పత్రిలో చేర్పిన పోలీసులు


హైదరాబాద్,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తిని పోలీసులు కాపాడారు. టెక్నాలజీ సాయంతో గంట వ్యవధిలోనే కేసును ఛేదించారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీరప్పనగర్‌కు చెందిన మాలంపాక బాబీ (28) ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం డ్యూటీకి వెళ్తున్నానంటూ ఇంటి నుంచి బయటకు వచ్చాడు. అనంతరం తన బావమరిదికి ఫోన్ చేశాడు. తాను చనిపోతున్నానంటూ చెప్పి ఫోన్ స్విచాఫ్ చేశాడు. కుటుంబసభ్యులు ఆయనకు తెలిసిన వారిని సంప్రదించినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్.. బాబీ మొబైల్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేశారు.

# స్ట్రాంగ్ టీమ్ ఏర్పాటులో రేవంత్



హైదరాబాద్, ఆగస్టు 13, (న్యూస్ పల్స్) రాజకీయాల్లో అనుభవం ముఖ్యం కాదు. అప్పటికప్పుడు అనువైన నిర్ణయాలు తీసుకోవడమే రాజకీయాల్లో రాణిస్తారు. గతంలో మంత్రి పదవి కూడా దక్కని రేవంత్ రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. ఇది ఆయన వద్దకు చేరిన పదవి కాదు. శ్రమించి.. చెమటోడ్చి తన వద్దకే పదవిని రప్పించుకున్నారు. ఉద్దండులను, సీనియర్ నేతలను తోసిరాజని ఆయన పదవి తెచ్చుకోవడం ఆషామాషీ కాదు. ఎందుకంటే అది కాంగ్రెస్ పార్టీ. ఒకరు ముందుకు నెడితే.... నలుగురు వెనక్కు లాగుతారు. అలాంటి కాంగ్రెస్ ను తన నాయకత్వంలో అధికారంలోకి తేవడం నిజంగా రేవంత్ రెడ్డి లక్కు అనే చెప్పాలి. పదేళ్లు ఎవరికీ సాధ్యం కానిది తాను చేసి చూపించారన్న పేరును హైకమాండ్ వద్ద తెచ్చుకోగలిగారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అనేక అనుమానాలు బయలుదేరాయి. బీఆర్ఎస్ నేతలే ఈ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని నేతలు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను సోదిలో లేకుండా చేయగలిగారు. ఒక్క సీటు రాకుండా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఎందుకంటే రైతు రుణమాఫీతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలుకు తేదీలు చెప్పి మరీ ప్రజలను మరలా కాంగ్రెస్ వైపు సమర్థవంతంగా తిప్పగలిగారు. వచ్చింది ఎనిమిది స్థానాలయినా తక్కువమీ కాదు. ఎందుకంటే బీజేపీని తట్టుకుని మరీ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంటు స్థానాలను దక్కించుకోగలిగింది.ఇక కాంగ్రెస్ లోనూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నాళ్లు ఉంటారన్న అనుమానం అందరిలోనూ కలిగింది. ఈ నేపథ్యంలో తన చుట్టూ ఉన్న టీంను ఆయన గట్టిగా చేసుకున్నారు. ముఖ్యంగా దళిత సామాజికవర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క లేకుండా రేవంత్ రెడ్డి అడుగు కూడా బయటపెట్టరు. ప్రతి కార్యక్రమంలో ఆయన తన వెంట ఉండేలా చూసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లినా.. మరో చోటకు వెళ్లినా భట్టికి ఇచ్చే గౌరవం మరొక నేతకు ఆయన ఇవ్వడం లేదు. అలాగే ఎన్నికలకు ముందు వరకూ తనపై ఒంటి కాలుపై లేచే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలను కూడా ఆయన దారికి తెచ్చుకోగలిగారు. ఎంతగా అంటే మరోసారి సీఎం రేవంత్ అనే అన్నంత తరహాలో వారు చేస్తున్న వ్యాఖ్యలు రేవంత్ వారిని ఏ రకంగా సెట్ చేయగలిగారో చెప్పకనే చెప్పాలి. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తన వైపునకు రప్పించడంలో కూడా రేవంత్ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. మైండ్ గేమ్ ఆడి కొందరు నేతలను నేరుగా బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి తెచ్చుకోగలిగారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకత్వం నుంచి కొంత ఇబ్బందులు ఎదురయినప్పటికీ రేవంత్ రెడ్డి వారిని బుజ్జగించి మరీ పార్టీలో చేర్చుకున్నారు. జగిత్యాల వంటి చోట సీనియర్ నేత జీవన్ రెడ్డి అలక బూనినా అక్కడి నుంచి సంజయ్ కుమార్ కు పార్టీ కండువా కప్పడంలో సక్సెస్ అయ్యారు. ఇలా ఒక్కొక్కటి అధిగమిస్తూ అసెంబ్లీలో, మండలిలో కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటూ పోతున్నారు. నిత్యం ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కారానికి చూపుతూ కేసీఆర్ కు, తనకు మధ్య తేడాను చూపిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి రోజు రోజుకూ స్ట్రాంగ్ అవుతున్నారు. ఇక అమెరికా పర్యటనతో పెట్టుబడులు తేవడంలో సక్సెస్ అయి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోమని నిరూపించుకోగలిగారు.

# వక్ఫ్ సవరణ బిల్లు.. జాయింట్ కమిటీ చైర్మన్‌గా బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్



న్యూఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు-2024 పై అధ్యయనానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ని కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మొత్తం 31 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. తాజాగా ఈ కమిటీకి చైర్మన్‌గా బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.వక్ఫ్ (సవరణ) బిల్లు 2024ను కేంద్రం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వక్ఫ్ ఆస్తులను నియంత్రించే అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్లకు దఖలుపరిచే విధంగా సవరణలు ప్రతిపాదించడం వివాదాస్పదమైంది. అంతేకాకుండా మహిళలతోపాటు, ముస్లిమేతరులకు వక్ఫ్‌బోర్డుల్లో ప్రాతినిధ్యం కల్పించే ప్రతిపాదనపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బిల్లును విపక్ష ఇండియా కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో వెనక్కి తగ్గిన కేంద్రం బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీ కి పంపేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలోనే జేపీసీని ఏర్పాటు చేసింది.ఇందులో లోక్‌సభ నుంచి 21 మంది సభ్యులకు అవకాశం కల్పించారు. జగదాంబికా పాల్ (కమిటీ చైర్మన్), నిషికాంత్ దూబే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డీకే అరుణ, గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మొహమ్మద్ జావేద్, మౌలానా మొహిబుల్లా నాద్వి, కళ్యాణ్ బెనర్జీ, ఎ రాజా, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దిలేశ్వర్ కమైత్, అరవింద్ సావంత్, సురేష్ గోపీనాథ్, నరేష్ గణపత్, అరుణ్ భారతి, అసదుద్దీన్ ఒవైసీ కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇక రాజ్యసభ నుంచి బ్రిజ్ లాల్, మేధా విక్రమ్ కులకర్ణి, గులాం అలీ, రాధా మోహన్ దాస్ అగర్వాల్, సయ్యద్ నజీర్ హుస్సేన్, మొహమ్మద్ నదీముల్ హఖ్, విజయసాయి రెడ్డి, మొహమ్మద్ అబ్దుల్లా, సంజయ్ సింగ్ , ధర్మశాల వీరేంద్ర హెగ్డే ఈ కమిటీకి సభ్యులుగా వ్యవహరించనున్నారు.

## తెలంగాణకు మూడురోజులు వర్ష సూచన

హైదరాబాద్, ఆగస్టు 13, తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది.శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.



## సీతారామతో ఉమ్మడి జిల్లాలో గోదావరి గలగలలు

### 15న వైరాలో భారీగా సిఎం రేవంత్ సభ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

ఖమ్మం,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. దక్షిణ అయోధ్యకు రైల్వేలైన్ రాబోతుందని.. త్వరలో కొత్తగూడెం విమానాశ్రయం రాబోతుందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు.÷ాజకీయ అసూయతో చేసే విమర్శలను తాను పట్టించుకోనని స్పష్టం చేశారు.

# సానిటేషన్ పై మరింత శ్రద్ద పెట్టండిస్వచ్చదనం



**- పచ్చదనంను నిరంతరం కొనసాగించండి**

**విషజ్వరాలతో గతంలో ఊర్లకు ఊర్లే మంచాన పడ్డాయి**

**ఇప్పుడు అటువంటి పరిస్తితులు లేవు**

**ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవుస్వచ్చదనం**

**- పచ్చదనంతో పారిశుధ్యం మెరుగుపడింది**

**వర్షాకాలం కావడంతో మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది**

**నిధుల కొరత ను అధిగమిస్తాం**

**రైతు రుణ మాఫీ పూర్తైన తర్వాత గ్రామ పంచాయితీలకు కావాల్సినంత నిధులు**

**జిల్లా అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలుసచివాలయంలో మంత్రి వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్ ఆగస్టు 13.గ్రామాల్లో పారిశుద్య నిర్వహణపై మరింత శ్రద్ద పెట్టాలని రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, అధికారులకు ఆదేశాలు జారి చేసారు. స్వచ్ఛదనం-పచ్చదనం స్పెషల్ డ్రైవ్ లో అనుకున్న ఫలితాలు సాధించినప్పటికీ..సానిటేషన్ మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్యం సరిగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ...అందుకే పల్లెల్లో నిరంతం స్పెషల్ డ్రైవ్ ను కొనసాగించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతం తదితర అంశాలపై జిల్లా పంచాయతి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సచివాలయం నుంచి మంత్రి సీతక్క మంగళ వారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, కమిషనర్ అనితా రామచంద్రన్ తో కలసి...ఆయా అంశాల్లో సాధించిన పురోగతిని జిల్లాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం సక్సెస్ కోసం జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుద్య కార్మీకుల వరకు అంతా బాగా కష్టపడ్డారని అభినందించారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవం రోజు సన్మానించాలని జిల్లా అదికారులను ఆదేశించారు. గతంలో పోలిస్తే స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరిగిందని.. దాన్ని మరింత మెరుగు పరచాలని మంత్రి సూచించారు. మండలాల వారిగా నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పారిశుద్య పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రతి నెలలో మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేసారు. ఆయా జిల్లాల్లో పారిశుద్య లోపాలపై వార్తలు రావడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టిన తర్వాత అలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఆ సందర్భంగా పారిశుద్యానికి అవసరమైన బ్లీచింగ్ పౌడర్, ఇతర మెటిరియల్ కొరత ఎక్కడా లేదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అయితే పారిశుద్య నిర్వహణలో లోటు పాట్లుంటే సరిదిద్దుకోవాలని..అదే సమయంలో తప్పుడు వార్తలు వస్తే వాస్తవాలను ప్రజలకు తెలియ చేప్పాలన్నారు మంత్రి సీతక్క. ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేసారు. గత ప్రభుత్వం లో చికెన్ గునియా వంటి విష జ్వరాలతో ఊర్లకు ఊర్లు మంచాన పడ్డాయని..ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవని గుర్తు చేసారు. జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామ పంచాయతీల్లో నియమితులైన స్పెషల్ అధికారులు ప్రతిరోజు కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ప్రతి రోజు సిబ్బంది హాజరును, చేసిన పనుల వివరాలను పై అధికారులకు నివేదించాలని చెప్పారు. అప్పుడే సిబ్బంది బాద్యతలో పనిచేస్తారని మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం

### గడువ్వును 15 వరకు పొడిగించిన కాళోజీ వర్సిటీ

### హైకోర్టులో పిటిషన్ దాఖలు..విచారణ నేటికి వాయిదా

వరంగల్ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపీటెంట్) కోటా కింద 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసింది. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభంకాగా.. 4 నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు. ÷ాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్-3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం మెడికల్ సీట్ల ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాదించారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. ,, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14కు వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఎంబీబీఎస్ వెబ్‌కౌన్సెలింగ్‌లకు సంబంధించి కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలో ఎంపికైనవారు మాత్రమే వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 49,143 మంది ర్యాంకులను ప్రకటించింది.

## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

### పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

### నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్

హైదరాబాద్,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷-లకైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.



కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 14-08-2024

## విశ్వ క్రీడల్లో వివాదాలు

పారిస్ ఒలింపిక్స్‌ను కొన్ని వివాదాలు చుట్టుముట్టాయి. లింగ అర్హత, డ్రగ్స్, యాంటీ సెక్స్ బెడ్‌లు, బాక్సింగ్ పాయింట్లు ఇలా ఎన్నో వివాదాలు విశ్వ క్రీడల్లో జరిగాయి. డ్రగ్స్ కొనేందుకు యత్నించిన ఆస్ట్రేలియ హాకీ జట్టు ఆటగాడు టామ్ క్రెయిగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్రెయిగ్‌ను విచారణ కోసం యాంటీ డ్రగ్ విభాగానికి అప్పగించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనపై క్రెయిగ్ క్షమాపణలు చెప్పాడు. తాను ఘోరమైన తప్పు చేశానని... తన చర్యకు పూర్తి బాధ్యత వహిస్తానని తెలిపాడు. లైంగిక వేధింపుల ఆరోపణలపై ఈజిప్టుకు చెందిన 26 ఏళ్ల ఒలింపిక్ రెజ్లర్ మొహమ్మద్ ఇబ్రహీంను అరెస్టు చేసినట్లు ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. మొహమ్మద్ టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు. పారిస్ కేఫ్ వెలుపల వెనుక నుంచి ఒక మహిళను పట్టుకున్నందుకు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పారిస్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. స్వదేశానికి వెళ్లే కొద్ది గంటల ముందు మొహమ్మద్ ఈ పని చేశాడుఒలింపిక్ విలేజ్ నుంచి అందంగా ఉన్నదన్న కారణంతో పరాగ్వే స్విమ్మర్ లువానా అలోన్సోను పంపించేయడం కూడా వివాదం రేపింది. ఆమె అందం కారణంగానే బయటకు పంపిచారనే ప్రచారం జరిగింది. ఆమె అందంతో జట్టులోని ఇతర ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తోందన్న కారణంతో అలోన్సోను స్వదేశానికి పంపించేశారు. ఆమె పరాగ్వే జట్టులో అనుచితమైన వాతావరణాన్ని సృష్టించిందని పరాగ్వే ఒలింపిక్ కమిటీ వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఓ అథ్లెట్‌కు ఊహించని విధంగా ఓటమి ఎదురైంది. పురుషుల పోల్ వాల్ట్ ఈవెంట్లో పురుషాంగం తగిలి... ఫ్రెంచ్ అథ్లెట్ ఆంథోనీ అమ్మిరాటికి పతకం చేజారింది. జంప్ చేస్తున్నప్పుడు జననాంగం పోల్‌కు తగలడంతో అతను నాలుగో స్థానంలో నిలిచాడు. అయితే ఇదే ఇప్పుడు అంథోనీకి పోర్న్ సినిమాల్లో బోలెడు ఆఫర్లను తెచ్చిపెట్టింది. పోర్న్ సినిమాల్లో నటిస్తే 2, 50,000 డాలర్లు ఇస్తామని కూడా అంథోనీకి ఆఫర్ లెటర్ వచ్చింది. అయితే అతడు దానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు. ఈ ఒలింపిక్స్‌లో లింగ అర్హత వివాదం తీవ్ర కలకలం రేపింది. సాక్షాత్తూ ఇటలీ ప్రధాని మెలోని కూడా దీనిపై స్పందించాల్సి వచ్చింది. మహిళల కుస్తీల్లోకి ఎక్స్, వై క్రోమోజోమ్‌లు ఉన్న అథ్లెట్లను ఎలా అనుమతిస్తారని చాలామంది ప్రశ్నించారు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ మొత్తం 7 పతకాలు సాధించే అవకాశం ఉన్నా.. కేవలం 6 పతకాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే ఈ ఒలింపిక్స్‌లో భారత్ మరో 7 పతకాలు సాధించి ఉండేది. కానీ, ఈ పతకాలు తృటిలో మిస్ అయ్యాయి. గల్లంతైన ఆ 7 పతకాల వివరాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఈ ఒలింపిక్స్‌లో మను భాకర్ అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే, మను భాకర్ పతకం సాధించే అవకాశం ఉంది. ఆమె 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలో పతకం సాధించలేదు. కానీ, తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీఫైనల్‌కు చేరాడు. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13-21, 21-16, 21-11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓడిపోయాడుమహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరఫున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచింది. మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరఫున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచిందిమిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్ భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. కాంస్య పతక పోరులోనూ ఈ జోడీ ఆడింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు మరో పతకం వస్తుందని అంతా భావించారు. కానీ, అమెరికాకు చెందిన కేసీ కౌఫోల్డ్, బ్రాడీ ఎలిసన్ 2-6తో ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్ జోడీని ఓడించి పతకం సాధించాలనే భారత్ కలలు నీరుగార్చారు. ఇక్కడ కూడా ఈ భారత జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది. భారత షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచ్చింది. అతను 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే, క్రొయేషియా ఆటగాడు మారిసిక్ మిరాన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు

## సమస్యల వలయంలో గురుకులాలు.. చీమకుట్టినట్లైనా లేని ప్రభుత్వం: హరీశ్‌రావు

హైదరాబాద్:ఆగష్టు 13: రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలు, గురుకులాల్లో కనీస వసతులు లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పెద్దపల్లి, సంగారెడ్డి, అదిలాబాద్.. ఇలా రాష్ట్రంలో ఎక్కడి ఐటీఐల పరిస్థితి చూసినా అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పారిశుద్ధ్య నిర్వహణ లేక, టాయిలెట్స్, అవసరమైన సిబ్బంది లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. లైబ్రరీలో కంప్యూటర్లు, ఇతర యంత్రాలు, పనిముట్లు పనిచేయడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నారని వెల్లడించారు. కొన్ని చోట్ల ఐటీఐ తరగతుల్లోకి వాన నీరు చేరి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇక గురుకులాల పరిస్థితి నానాటికీ దిగజారుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కలుషిత ఆహారంతో విద్యార్థుల అస్వస్థత, పాము కాటుకు విద్యార్థి మృతి, డెంగీ జ్వరంతో విద్యార్థి



దుర్మరణం వంటి వార్తలు రాష్ట్రంలో నిత్యకృత్యం అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. అత్యధిక ప్రాంగణాలు దోమలు, ఈగలతో మురికి కూపాలుగా ఉన్నాయని తెలిపారు. స్నానాల గదులకు డోర్లు కూడా లేని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. సరిపడా బాత్‌రూంలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని, పెడుతున్న భోజనం కూడా నాణ్యంగా ఉండటం లేదన్నారు. దిక్కులేక కారం అన్నంతో కడుపులు నింపుకుంటున్నారని చెప్పారు. వాటర్ ట్యాంకులు మురికితో పాకురు పట్టి ఉంటున్నాయని తెలిపారు. ఆ నీటినే విద్యార్థులు స్నానానికి, ఇతర అవసరాలకు వాడుతుండటంతో చర్మవ్యాధుల బారిన పడుతున్నారని వెల్లడించారు.ఇన్ని సమస్యల మధ్య విద్యార్థులు చదువుపై ఎలా దృష్టి సారిస్తారని ప్రశ్నించారు. గురుకులాల్లో చదివితే విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని తల్లిదండ్రులు ఎలా నమ్ముతారని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన గురుకులాలు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దిగజారుతుండటం శోచనీయమని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఐటీఐలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన అన్ని సౌకర్యాలు వెంటనే కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఐటిఐ కాలేజీలు, గురుకులాల్లో కనీస వసతులు లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం.

## తెలంగాణ డెయిరీని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర : శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ :ఆగష్టు 13: తెలంగాణ డెయిరీని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. రైతులు పాడి పరిశ్రమ నుంచి వైదొలిగి, వలస కూలీలుగా వెళ్లే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు డబ్బులు చెల్లించేవాళ్లం. కాంగ్రెస్ హయాంలో నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. మరో నాలుగు నెలలు గడిచినా డబ్బులు ఇవ్వట్లేదు. డబ్బులు ఇవ్వకపోతే పాడి రైతు ఎలా బతుకుతాడు..? దాణా ఎక్కడ్నుంచి తెస్తాడు..? పాల ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుంది.? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ నిలదీశారు.రాష్ట్రంలో పాలకు బాగా డిమాండ్ ఉంది. ఒక్క హైదరాబాద్‌లోనే 30 లక్షల లీటర్లు అవసరం. 5 లక్షల లీటర్లు కూడా సేకరించలేకపోతున్నారు. ఈ 5 లక్షల లీటర్లలో 50 శాతం కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే వస్తున్నాయి. మిగతా 25 లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ డైయిరీని మూసేయాలని కుట్ర జరగుతోంది. ఏపీ డెయిరీని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. గుంటూరు, విజయవాడ నుంచి పాలు వస్తున్నాయి. అవి కల్తీవో.. మంచివో తెలియని పరిస్థితి ఉంది. యూరియాతో పాలు తయారు చేస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయని శ్రీనివాస్ గౌడ్ గుర్తు చేశారు.కల్తీ పాలతో




క్యాన్సర్ వస్తుందని డాక్టర్లే చెబుతున్నారు. కల్తీ పాలు తెచ్చి హైదరాబాద్‌లో తాగిస్తున్నారు. దీంతో ప్రాణాలు పోతాయి. విషపూరితమైన పాలు తాపేందుకు ఇతర డెయిరీలను ప్రోత్సహిస్తున్నారు. తెలంగాణ డెయిరీని బొందపెట్టి ఆంధ్రా డెయిరీని పైకి లేపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందువల్లే తెలంగాణ డెయిరీకి ప్రోత్సహకాలు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ డెయిరీని కాపాడుకున్నాం. సకాలంలో దాణా ఇచ్చాం. సబ్సిడీ మీద బర్రెలు, ఆవులను ఇచ్చారం. ఇప్పుడు సబ్సిడీ, దాణా పోయింది. పాలు పోసిన రైతులకు పైసలు ఇవ్వట్లేదు. నెయ్యిని మురగబెడుతున్నారు. యాదాద్రికి, తిరుపతికి, వేములవాడకు ఇవ్వొచ్చు కదా.. ఈ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేస్తోంది అని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

## మళ్లీ తెరపైకి కోవర్టు పాలిటిక్స్..

హైదరాబాద్, ఆగస్టు 13 (న్యూస్ పల్స్) తెలంగాణ రాజకీయం మయా రంజుగా నడుస్తోంది. రోజుకో ఇష్యూపై నేతలు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా బీజేపీ నేతల తీరుపై నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ నేతలు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని మళ్లీ రచ్చ మొదలెట్టారు. తెలంగాణలో షాడో మంత్రుల పాలన నడుస్తోందంటూ ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు రెండు విలీన ప్రచారంతో ఉక్కబోత అనుభవిస్తున్నాయి?.. మాకు.. మాకూ ఏ సంబంధం లేదు నమ్మండి మహాప్రభో అంటూ చెప్పుకోవ డానికి నానాపాట్లు పడుతున్నాయి?. ఇంతకీ విలీన ప్రచారం ఎందు కు జరుగుతోంది?ఈ ప్రచారంలో వాస్తవమెంత? ఈ ప్రచారంతో మునిగేదెవరు?తేలేదెవరు?.?నిజం గడపదాటేలోపు? అబద్ధం ఊరంతా తిరిగొస్తుందంటా?. ఈ సామెత ఎవరు చెప్పారోగానీ? రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఇప్పుడు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమట?. అంటూ సోషల్ మీడియాలో మొదలైన ప్రచారం అబద్ధమని చెప్పుకోడానికి ఇరుపార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు.తప్పుడు ప్రచారం చేసిన వారిని కోర్టుకు ఈడుస్తామని బీఆర్ఎస్ హెచ్చరిస్తుంటే? అసలు అలాంటి ఊసేలేదంటూ బీజేపీ నేతలు మొత్తు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారానికి మరింత మసాలా దట్టిస్తూ కాంగ్రెస్ నేతలు పండగ చేసుకుంటున్నారు.ఎవరు పుట్టించారో? ఎందుకు పుట్టించారో? ఏం ఆశిస్తున్నారో? కానీ, బీజేపీలో బీఆర్ఎస్ విలీనమనే ప్రచారం రెండు పార్టీలకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా రెండు పార్టీలూ చేతులు కలిపి ప్రభుత్వంపై పోరాడటానికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. రాజకీయ వ్యూహాలు రచించడంలో అపర చాణుక్యుడిగా పేరు తెచ్చుకున్న మాజీ సీఎం కేసీఆర్‌కే ఇలాంటి సంకట స్థితి ఎదురుకావడం?. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి ఆయన ఎలా బయటపడతారనేది ఆసక్తి పుట్టిస్తోంది.వాస్తవానికి బీజేపీలో బీఆర్ఎస్ విలీనమన్న ప్రస్తావన రెండు పార్టీల నేతలు అసలు ఊహించలేకపోతున్నారు. నిజమో అబద్ధమో తేలకపోయినా.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో వెళ్లాలనే ప్రయత్నం బిఆర్ఎస్ చేసిందనే టాక్ నడిచింది. అదప్పుడు పట్టాలెక్కలేదు. అయితే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా డీలా పడిపోవడంతో ఇక విలీన ప్రచారం జోరందుకుంది. ఆ దిశగా రెండు వైపుల నుంచి ఎలాంటి కదలిక లేకపోయినా, అసలు అలాంటి అవసరం ఇప్పుడు రెండు పార్టీలకూ ఏ మాత్రం లేకపోయినా?. ఈ ప్రచారానికి ప్రభుత్వ పెద్దలు ఎక్కువ ప్రాధాన్యమివ్వడం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్, బీజేపీ మధ్య సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారంతోనే రెండు పార్టీలూ నష్టపోయాయనే విశ్లేష ణలు ఉన్నాయి. ఆ తర్వాత రెండు పార్టీలు పొత్తులు కుదుర్చు కునేందుకు ప్రయత్నిస్తున్నాయనే ప్రచారంతో లోక్ సభ ఎన్నికల్లో కారుకు గండి పడింది. ఇక ఇప్పుడు ఆ రెండు పార్టీలూ కలిసిపోను న్నాయనే ప్రచారంతో బీజేపీ, బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి బీఆర్ఎస్ నేత వివేకానంద. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల మధ్య బంధం రోజురోజుకూ బలపడుతోందన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్‌పైనా ఘాటుగా రియాక్ట్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కోవర్టులా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు బండి సంజయ్ కేంద్ర మంత్రి కాదని.. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని వివేకానంద హాట్ కామెంట్స్ చేయడం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్‌రెడ్డిపైనా విమర్శలు గుప్పించారు వివేకానంద. బీజేపీ నేతలపై రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపిస్తున్నారన్నారు. ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ స్నేహం వల్ల రాష్ట్రానికి ఉపయోగం లేకపోగా.. నష్టం ఎక్కువ జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు? చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు వివేకానంద. రేవంత్‌రెడ్డి బీజేపీతో ఫ్రెండ్‌షిప్‌ను పక్కనపెట్టి? పాలనపై దృష్టి పెట్టాలన్నారు.ఇటు మరో బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి సైతం? బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనన్నారు. కేటీఆర్‌ను జైలులో వేస్తామంటున్న బండి సంజయ్?అసలు కేంద్రమంత్రా, ముఖ్యమంత్రా?? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని.. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మధ్య ఓ అవగాహన ఉందన్నారు. అంతకుము ందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పలుసార్లు ఇవే కామెంట్స్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముమ్మాటికి ఒకటేనంటూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం? బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎప్పటినుంచో ఫ్రెండ్స్ అని ఆ విషయం అందరికి తెలుసంటోంది. ఇటు బీజేపీ సైతం ఏం తగ్గట్లేదు.. హే మాకు ఎవరిదో దోస్తీ లేదు అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే కలిసి పనిచేస్తున్నాయంటూ కౌంటర్ ఎటాక్‌కి దిగుతున్నారు

## టెలిగ్రాఫ్ దినపత్రిక ఎడిటర్‌గా బ్రిటన్ మాజీ ప్రధాని !



లండన్:ఆగష్టు 13: బ్రిటన్‌కు చెందిన టెలిగ్రాఫ్ దినపత్రికకు.. ఎడిటర్‌గా ఆ దేశ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం టెలిగ్రాఫ్ దినపత్రిక గడ్డురోజులను గడుపుతున్నది. అయితే ఆ పత్రికను నధీమ్ జాహవి కొనుగోలు చేస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్.. నధీమ్ జాహవితో ఎడిటర్ పోస్టు గురించి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. టెలిగ్రాఫ్ న్యూస్‌పేపర్‌లో ఓ సీనియర్ పాత్రను పోషించేందుకు బోరిస్ ఆసక్తిగా ఉన్నట్లు స్కై న్యూస్ ఓ కథనాన్ని రాసింది. అయితే దీనిపై ఇంకా అగ్రిమెంట్ జరగలేదు.జాహవితో జాన్సన్ సంప్రదింపులు జరిపినట్లు టెలిగ్రాఫ్ సంస్థ తెలిపింది. సుమారు 20 ఏళ్ల పాటు బార్క్‌లే ఫ్యామిలీ టెలిగ్రాఫ్ పత్రిను నడిపింది. అయితే ప్రస్తుతం ఆ సంస్థ బాకీలు చెల్లించలేకపోతున్నది. దీంతో ఆ మీడియా ఔట్‌లెట్‌ను వేలానికి పెట్టారు. చాలా మంది కోటీశ్వరులు ఆ పత్రికను కొనుగోలు చేసేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. ఎడిటర్ పోస్టు విషయంలో మాత్రం జాన్సన్ ప్రతినిధి ఎటువంటి వివరణ ఇవ్వలేదు.

## బెయిల్‌ను తిరస్కరించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే..! సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: చట్టవ్యతిరేక కార్యకలాపాలు.. తదితర ప్రత్యేక చట్టాల కింద జరిగే నేరాలకు బెయిల్ నియమం వర్తిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయస్థానాలు తగిన కేసుల్లోనూ బెయిల్‌ను తిరస్కరించడం ప్రారంభిస్తే అది ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం పేర్కొంది. ప్రాసిక్యూషన్ ఆరోపణలు చాలా తీవ్రమైనవి అయినా.. బెయిల్ కేసును చట్టం ప్రకారం పరిగణించడం కోర్టు విధి అని పేర్కొంది. బెయిల్ అనేది నియమమని.. జైలు నుంచి మినహాయింపు అని తెలిపింది. ఇది ప్రత్యేక చట్టాలకు సైతం వర్తిస్తుందని చెప్పింది. న్యాయస్థానాలు బెయిల్ నిరాకరించడం ప్రారంభిస్తే రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్టేనని ధర్మాసనం అభిప్రాయపడింది.జలాలుద్దీన్ ఖాన్ అనే వ్యక్తిని బెయిల్‌పై విడుదల చేసేందుకు కోర్టు అంగీకరించింది. జలాలుద్దీన్ ఖాన్‌పై ఉపా యాక్ట్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అతను నిషేధి సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (ఖఈఎ) సభ్యులకు తన ఇంటిపై అంతస్తును అద్దెకు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడు నేరపూరిత కుట్ర, ఉగ్రవాదం, హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు పన్నిన కుట్రలో భాగమయ్యాడని ఎన్ఐఏ ఆరోపించింది. నిందితులు ఫుల్వారీ షరీఫ్ (పాట్నా)లోని అహ్మద్ ప్యాలెస్‌ను అద్దెకు తీసుకొని వసతి ఏర్పాటు చేసుకున్నారని.. భవనాన్ని హింసాత్మక చర్యలకు, సమావేశాలను నిర్వహించేందుకు, శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించినట్లుగా ఆరోపణలున్నాయి. 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్ పర్యటన సందర్భంగా అలజడి సృష్టించేందుకు నిందితులు కుట్ర పన్నినట్లుగా బిహార్ పోలీసులకు సమాచారం అందింది. ఆ తర్వాత 11 జులై 2022న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

## రామ్ దేవ్ బాబాకు భారీ ఊరట.. ధిక్కరణ కేసును ముగించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: యోగా గురు రామ్‌దేవ్ బాబా కు భారీ ఊరట లభించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలను రూపొందించారని పతంజలి ఆయుర్వేద్ ఎండీ ఆచార్య బాలకృష్ణ యోగా గురు బాబా రామ్‌దేవ్‌లపై నమోదైన ధిక్కరణ కేసును సుప్రీంకోర్టు మూసివేసింది. ఈ ప్రకటనలకు సంబంధించి రామ్ దేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని కోర్టుకు విన్నవించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది.కొవిడ్ వ్యాక్సినేషన్, అల్లోపతికి వ్యతిరేకంగా పతంజలి ప్రచారం చేసిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై జస్టిస్ హిమా కోహ్లీ, అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పంతజలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆరోపించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలను పతంజలి ప్రింట్ మీడియాలో ప్రచురించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.ధిక్కార నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో.. ఇద్దరిని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు కోరారు. ఆ క్షమాపణలను కోర్టు తిరస్కరించింది. తప్పుడు ప్రకటనలపై క్షమాపణలు కోరుతూ పత్రికల్లో యాడ్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. మళ్లీ 7న విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పతంజలిని మందలించింది. ఆ తర్వాత విచారణలో బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు వ్యక్తిగత హాజరు నుంచి సర్వోన్నత న్యాయస్థానం మినహాయింపును ఇచ్చింది.

# దళిత బంధు రెండవ విడత నిధులు కేటాయించాలి



కామారెడ్డి జిల్లా ఆగస్టు 13 లోకంతీరుదళిత బంధు రెండవ విడత నిధులు కేటాయించాలని మంగళవారం కామారెడ్డి అడిషనల్ కలెక్టర్ కు దళిత బంధు లబ్ధి దారులు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజక వర్గంలోని బీబీపేట, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, భిక్నూర్, దోమకొండ, కామారెడ్డి మండలాల దళిత బంధు లబ్ధిదారులు స్వామి, రాజు, నర్సింలు, ధన్ రాజు, శంకర్, గంగాధర్, గంగారాం, ఎల్లం, లింగం, రామ స్వామి, సాయికుమార్, పరుశరాం, దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్ ఓ సి అందజేత



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 13 ( లోకంతీరు )కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన గంగాధర్ ఆర్ ఎం పి డాక్టర్ కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం ఆయనను నిమ్స్ హాస్పటల్ కు తరలించారు. అతని వైద్య ఖర్చుల కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి 75000 రూపాయల ఎల్ ఓ సి అందజేశారు.ఆపదలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలన , - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి జిల్లా ఆగస్టు 13 లోకంతీరు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. శకటాలు తిరిగే ప్రదేశమును, స్టాళ్ల ప్రదర్శన ఏర్పాటు చేసే స్థలాలను చూశారు. వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేయడానికి ఆగస్టు 14 లోపు ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, ఆర్డీవో రంగనాథ్ రావు, డి.ఎస్.పి నాగేశ్వరరావు, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అమ్మ జన్మనిస్తే అవయవ దాతలు పునర్జన్మ ఇస్తారు

## భిక్కనూరు లో అవయవ దానం పై అవగాహన సదస్సు






కామారెడ్డి జిల్లా ఆగష్టు 13 లోకంతీరుతాను మరణించినా మరికొందరి ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం అవయవదానం వల్ల కలుగుతుందని బిక్కనూరు సిఐ సంపత్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా భిక్కనూరు విజ్ఞాన్ పాఠశాలలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సిద్ధిరామేశ్వర ట్రస్ట్, ఎన్ హెచ్ ఆర్ సి కామారెడ్డి, విజ్ఞాన్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో భిక్కనూరు సిఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో అవయవదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో వివిధ కారణాలతో అవయవాలు చెడిపోయిన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ అవయవ దానం చేసి వారి ప్రాణాలను కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు.ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించడంలో దేశంలోని కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, అదేవిధంగా అవయవ దానంలో కూడా ముందంజలో ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదన్నారు.జీవన్ దాన్ తెలంగాణ సంస్థ ప్రతినిధి మాలోత్ మహిపాల్ మాట్లాడుతూ అవయవ దానం చేసేవారు అవయవాలు అవసరం ఉన్నవారు తమ సంస్థ ద్వారా రిజిస్టర్ చేసుకొని ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ఇటీవల చిన్న వయసులో సైతం కిడ్నీలు చెడిపోయి అనేకమంది బాధపడుతున్నారని అలాంటి వారి కోసం అవయవదానంతో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇటీవల బ్రెయిన్ డెడ్ అయి అవయవ దానం చేసిన దోమకొండకు చెందిన సాయిబు గారి నిఖిల్, పెద్ద మల్లారెడ్డి వాసి మెట్టు ప్రవీణ్, కామారెడ్డికి చెందిన గరిపల్లి మాధురి లక్ష్మి కుటుంబ సభ్యులను సన్మానించారు. వారు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి త్యాగాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్లయ్య, ఎస్సై సాయికుమార్, దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, విజ్ఞాన్ పాఠశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ మనోజ్, సిద్ది రామేశ్వర ట్రస్టు, ఎన్ హెచ్ ఆర్ సి కామారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ అకాడమిక్, అడ్మిషన్ ల పై సమీక్ష



నిజామాబాద్, ఆగస్టు 13(లోకంతీరు):నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపూడి రవికుమార్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను అకాడమిక్, అడ్మిషన్ల విషయమై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను ఈ నెల 20వ తేదీ వరకు ఇంకా తీసుకోవచ్చని తెలియజేశారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన పేద, బడుగు, మైనారిటీ, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థి, విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. 20వ తేదీ లోగా ప్రతి విద్యార్థి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల ఫోటో, సంతకాలను కూడా ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని, అవసరమైతే మరిన్ని పాఠ్యపుస్తకాలను ఇంటర్ బోర్డు నుండి తెప్పించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే కళాశాలలలో పచ్చదనం, పరిశుభ్రత , మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం పై ప్రిన్సిపాల్ లు దృష్టి సారించాలని ఆదేశించారు. కళాశాలలలో విద్యార్థిని విద్యార్థుల కు ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఏ కళాశాలలో ర్యాగింగ్ జరగకూడదని ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే మత్తు పదార్థాలు, డ్రగ్స్, సెల్ ఫోన్ల వాడకం నిషేధించాలని వాటి పై తదితర సామాజిక మాధ్యమాలపై కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం కళాశాల కమిటీ లను ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం నిషేధం,ర్యాగింగ్ నిషేధం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో ఈ అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.ప్రతి కళాశాలలో మొక్కలు నాటడంతోపాటు వాటి పరిరక్షణ పై దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లాలోని అన్నీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో సంఘటనలకు నిరసనగా... నగరంలో భారీ కోవత్తుల ర్యాలీ ...







నిజామాబాద్ ,ఆగస్టు 13(లోకంతీరు):బంగ్లాదేశ్ లో హిందువుల పైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారణకాండనకు నిరసనగా ఇందూర్ నగరంలో రాజరాజేంద్ర చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ×అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నా దాడులు చరిత్రత్మాకంగా హిందూ మారణాహోమం కంటే తక్కువ ఏమి కాదని, బంగ్లాదేశ్ లో మానవ హక్కుల సంఘం ఐన్ ఓ సలీస్ కేంద్ర లెక్కల ప్రకారం 2013 నుండి 2021 వరకు దాదాపు 4వేల దాడులు హిందువులపై జరిగాయాని, 27 జిల్లాలో హిందువుల ఇళ్లపై,వ్యాపారాలపై దాడి చేసి దోచుకున్నారాని హిందూ మహిళలను హత్యాచారాలు చేసి



పైశాచికంగా చిత్రహింహాలకు గురి చేసారన్నారు, హిందువులు తమ మతం వారు కాదని అక్కడ ఆసుపత్రులలో వైద్యం నిరకరించినందుకు ఒకే రోజులో 73 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఇస్కాన్ ఆలయం పై దాడి చేసి దేవి, దేవతలతో సహా దహనం చేస్తున్న ఇన్ని సంఘటనలు బంగ్లాదేశ్ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా హిందువుల పైన అనేక దాడులు జరుగుతున్నా ఈ దేశంలో సెక్యూలర్ అని చెప్పుకునే జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదుష్టకరం అన్నారు. కేవలం హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకునే మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్ధ రాజకీయాల కోసం బంగ్లాదేశ్ అక్రమచొరబాట్లకు కారకులై ఈ దేశ విచ్ఛిన్నన్ని కోరుకుంటున్నారని అన్నారు. మన తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు సి ఏఏ,ఎన్ ఆర్ సి కి వ్యతిరేకం అని 370 ఆర్టికల్ మల్లి అమలు చేస్తాం అనడం చూస్తేనే ఈ దేశం మీద కాంగ్రెసోళ్ళకీ ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతుందని అన్నారు. జమైతే ఇస్లామిక్ ఓ నిషేధిత సంస్థ వికారాబాద్ లో జరిగిన కార్యకలాపాలకు దాదాపు మూడు కోట్లు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. చైనా,పాకిస్తాన్ కి తొత్తులుగా మారి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను తీవ్రంగా ఖండించారు,హిందువులు అంత ఏకం కాకపోతే, హిందువులలో చైతన్యం రాకపోతే మన భారతదేశం కూడా మరో బంగ్లాదేశ్ గా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయ దండోరా మహోత్సవం బయలుదేరిన జిల్లా నాయకులు



కామారెడ్డి జిల్లా ఆగస్టు 13 లోకంతీరుఢిల్లీ కోట మీద జయకేతనం ఎగరవేసి ఆగస్టు 13 న మంగళవారం హైదరాబాద్ గడ్డమీద అడుగు¯ఎట్టడానికి వీరుడిలా విజయాన్ని మోసుకొస్తున్నఎస్సీ వర్గీకరణ విజయ సారధి మందకృష్ణ మాదిగ కు స్వాగతం పలుకుతూ కామారెడ్డి జిల్లా నుండి బయలుదేరిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట్ రాములు,జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, జిల్లా నాయకులు పుల్లూరి పూరషోత్తం, కొత్తోల్ల యాదగిరి, మాచారెడ్డి అధ్యక్షులు బట్ట రమేష్, రామారెడ్డి అధ్యక్షులు రాజనర్సయ్య, మహిళ అధ్యక్షులు లావణ్య, పాల్వంచ నాయకులు పేద్ద కాశీరం, రాజంపేట మహిళ అధ్యక్షులు సుజాత, ఎల్లంపేట్ గ్రామ అధ్యక్షులు చుక్కాపూర్ నాగరాజు,కొమ్ము కుమార్,రామారెడ్డి గ్రామ అధ్యక్షులు ఎల్లయ్య, రామారెడ్డి మండల ఉపాధ్యక్షులు సాయిలు, శైలేష్,పద్మ, టెకుర్ల విజయకుమార్,చింతకుంట చిన్న లింగం, భూపల్లి సాయిలు, రహీం మైనారిటీ నాయకులు,బాణాపురం లావణ్య, మహిళా నాయకులు బట్టు భాగ్య, ఏళ్ల సాయ్యవ్వ, తదితరులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

# సామూహిక జనగణమన...




నిజామాబాద్, ఆగస్టు 13(లోకంతీరు):భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా పగడాల దుబ్బ మండల అధ్యక్షులు కెప్టెన్ రాజు ఆధ్వర్యంలో సామూహిక జన గణ మన జాతీయ గీతమునగరంలోని దుబ్బ చౌరస్తా నందు ఆలపించారు.ఈ సందర్భంగా కెప్టెన్ రాజు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రతి రోజు ఒక్కొక్క కార్యక్రమం చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ రోజు జనగణమన జాతీయ గీతం ఆలపించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవల్లిక శ్రీధర్ కాశగౌడ్ ,శ్రీ రామ్, మల్లిఖార్జున్,నారాయణయాదవ్, రాంప్రసాద్,బీజేపీ నాయకులు ,కార్య కర్తలు ఉపాధ్యాయులు స్కూల్ బాల బాలికలు ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు బంద్.... ఇందూర్ నగర బంద్ కు పిలుపునిచ్చిన హిందూ ఐక్యవేదిక




× నిజామాబాద్ ఆగస్టు 13 (లోకంతీరు) : నేడు నిజామాబాద్ నగరంలో బంద్ కొనసాగనుంది. మంగళవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ×అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులతో సమావేశామై బాంగ్లాదేశ్ సంఘటన పై స్పందిస్తూ బాంగ్లాదేశ్ లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారనకాండకు నిరసనగా వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో నేడు( బుధవారం )రోజు ఇందూర్ నగర బంద్ కు పిలుపునిస్తూ నగరంలో ఉన్న వివిధ మార్చంట్ సంఘాల నాయకులు, విద్య సంస్థలు, సినిమా థియేటర్ యాజమాన్యాలు అందరు స్వచ్చందంగా బంద్ కు సహకరించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో పోలీసుల స్పెషల్ ఆపరేషన్

శంషాబాద్పంద్రాగస్టు తో పాటు వినాయక చవితి వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు.డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాసరావు సారథ్యంలో ఆర్జీఐఏ పోలీసులు రంగంలోకి దిగారు. వంద మంది స్పెషల్ పోలీస్ బృందంతో వివిధ హోటల్స్, లాడ్జీలు, బాయ్స్ హాస్టల్లో పాటు షాప్ లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ మేరకు అనువణువునా తనిఖీలు చేపట్టారు. శంషాబాద్ లోని వివిధ పాన్ షాపుల్లోనిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న మత్తు సంబంధిత పదార్థాలను సీజ్ చేశారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలకు భరోసా కల్పిస్తూనే, సంఘవిద్రోహ శక్తులపై ఉక్కు పాదం మోపుతామని ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇకనుంచి నిరంతరం ఆకస్మికంగా దాడులు కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు..


# సినిమా తీరు

## కమిటీ కుర్రోళ్ళు నిర్మాతగా నీహారిక సక్సెస్



నిర్మాతగా వ్యవహరించిన తొలి సినిమా కమిటీ కుర్రోళ్ళుతోనే విజయాన్ని అందుకున్నారు నిహారిక. 16 మంది కొత్త నటీనటులతో 'కమిటీ కుర్రోళ్ళు' ను నిర్మించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. దీంతో సినీ సెలబ్రిటీలు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తాజాగా రామ్ చరణ్ ఈ సినిమాను ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. 'నిహారిక.. ఘన విజయాన్ని సాధించినందుకు అభినందనలు. ఈ విజయానికి నువ్వు అర్హురాలివి. నీ టీమ్‌తో కలిసి నువ్వు పడిన కష్టం.. నీ కృషి, అంకిత భావం నిజంగా స్ఫూర్తిదాయకం. 'కమిటీ కుర్రోళ్ళు'లో భాగమైన అందరికీ అభినందనలు. ముఖ్యంగా ఈ కథకు జీవం పోసిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేక అభినందనలు' అని పేర్కొన్నారు. తాజాగా దర్శకధీరుడు రాజమౌళి కూడా ఈ టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హీరో నానితో పాటు.. సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్, స్టార్ డైరెక్టర్‌లు నాగ్ అశ్విన్, క్రిష్, సుకుమార్‌లు 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్‌ను అభినందించారు. నూతన దర్శకులు, నటీనటులను ప్రోత్సహించాలని, కొత్త కథలను ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో నటి నిహారిక దీన్ని నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథతో వంశీ దీనిని రూపొందించారు. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ సినీప్రియుల ఆదరణను సొంతం చేసుకుంది. ఈ విజయం పై నిహారిక మాట్లాడుతూ.. తాను జీవితంలో ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాల్లో నిర్మాతగా మారడం ఒకటన్నారు.

## నా పై వార్తలు రాసే ముందు సంప్రదించరా కృతి ఆగ్రహం




తనకంటే 10 ఏళ్ల చిన్న వ్యక్తితో డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన రూమర్స్ ఎంతో బాధించాయని నటి కృతిసనన్ అన్నారు. యూకేకు చెందిన కబీర్ బహియాతో కృతి డేటింగ్ చేస్తున్నట్లు ఇటీవల కొన్ని రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఆమె పుట్టినరోజు వేడుకను కబీర్‌తో కలిసి చేసుకున్నారని ఊహాగానాలు వినిపించాయి. వీళ్లిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. 'నా గురించి తప్పుడు సమాచారాన్ని రాసినప్పుడు నాతో పాటు నా కుటుంబం కూడా బాధపడుతుంది. దాని వల్ల వచ్చే పరిణామాలు మేమంతా ఎదుర్కోవాలి. ఎలాంటి వార్తలైనా సోషల్ మీడియా ద్వారా త్వరగా ప్రజల్లోకి వెళ్తాయి. అవి నిజమని భావించి ఎంతోమంది నాకు మెసేజ్‌లు చేస్తున్నారు. ఈ అబద్ధాల గురించి నిరంతరం స్పందించాలంటే చికాకు వేస్తోంది. అన్నిటికంటే ఇది ఎంతో ఇబ్బందిగా ఉంటుంది. '34 ఏళ్ల కృతి తన కంటే 10 ఏళ్ల చిన్న వ్యక్తితో డేటింగ్ చేస్తోంది' ఈ హెడ్డింగ్ ఎంతో మంది ఉపయోగించారు. ఏ మాత్రం నిజానిజాలు తెలుసుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు రాసేశారు. ఇలా రాయడం ఈరోజుల్లో కామన్ అయిపోయింది. గతంలో సోషల్ మీడియా లేనప్పుడు వార్తపత్రికల్లో వచ్చింది చూసి ప్రజలు ఓ అభిప్రాయానికి వచ్చేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. నెగెటివ్ కామెంట్స్ పెట్టడం ట్రెండ్ అయిపోయింది. వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడం.. అవతలి వారిపై రూమర్స్ క్రియేట్ చేయడం ఒకటి కాదు' అంటూ కృతి అసహనం వ్యక్తం చేశారు.

## గేమ్ ఛేంజర్.. మళ్ళీ ఇదొక టెన్షనా?

బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ గత ఏడాది పఠాన్, జవాన్ సినిమాలతో రెండు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ రెండు సినిమాలు కలిసి గత ఏడాది 2000 కోట్లకి పైగా కలెక్షన్స్ సాధించి బాలీవుడ్ కి మరిచిపోలేని రికార్డ్ ని ఇచ్చాయి. గత ఏడాది డంకీ మూవీ కూడా షారుఖ్ ఖాన్ నుంచి ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ పర్వాలేదనే టాక్ సొంతం చేసుకుంది.డార్లింగ్ ప్రభాస్ సలార్ కి పోటీగా డంకీ మూవీ థియేటర్స్ లోకి వచ్చింది. అయితే ఈ పోటీలో ప్రభాస్ సలార్ తో విన్నర్ గా నిలిచాడు. సలార్ వేవ్ ముందు డంకీ నిలబడలేకపోయింది. ఇదిలా ఉంటే ఈ ఏడాది బాలీవుడ్ నుంచి ఒక్క ఫైటర్ మూవీ తప్ప చెప్పుకోదగ్గ పెద్ద సినిమాలు రాలేదు. అక్షయ్ కుమార్ నుంచి బడే మియాన్ చోటే మియాన్ మూవీ రిలీజ్ అయిన డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది.టాలీవుడ్ నుంచి మాత్రం ఈ ఏడాది ద్వితీయార్ధంలో చాలా పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాయి. ఇప్పటికే యంగ్ రెబల్ స్టార్ కల్కి మూవీ వరల్డ్ వైడ్ గా 1150+ కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకొని ఈ ఏడాది టాప్ గ్రాసర్ గా నిలిచింది. నెక్స్ట్ సెప్టెంబర్ 27న దేవర మూవీ పాన్ ఇండియా లెవల్ లో థియేటర్స్ లోకి రానుంది. అయితే డిసెంబర్ నెలలో టాలీవుడ్ నుంచి ఎక్కువ సినిమాలు సందడి చెయ్యబోతున్నారు.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప ది రూల్ మూవీ డిసెంబర్ 6న థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ సినిమాకి పోటీగా విక్కీ కౌశల్ చావా మూవీ కూడా అదే రోజు రిలీజ్ అవుతోంది. అయితే పుష్ప ది రూల్ పై నార్త్ లో భారీ హైప్ నెలకొని ఉంది. ఇది చావాకి ఇంపాక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. ఈ సారి షారుఖ్ ఖాన్ రామ్ చరణ్ తో పోటీ పడబోతున్నారంట.షారుఖ్ వాయిస్ ఓవర్ అందిస్తోన్న మఫాసా- ది లయన్ కింగ్ యామినేషన్ మూవీ కూడా అదే టైమ్ లో రిలీజ్ అవుతోంది. 2019లో వచ్చిన మఫాసా- ది లయన్ కింగ్ కి ప్రీక్వెల్ గా ఇది రెడీ అవుతోందంట. ఇందులో షారుఖ్ ఖాన్ కొడుకులు ఆర్యన్ ఖాన్, అబ్రామ్ ఖాన్ సింబ, జూనియర్ మఫాసా పాత్రలకి వాయిస్ అందించారంట. మఫాసా యానిమేషన్ మూవీకి ఇండియాలో మంచి ఆదరణ ఉంది.గేమ్ ఛేంజర్ పైనే ఇప్పటికే పెద్దగా బజ్ లేదు. దర్శకుడు శంకర్ మీద ఇప్పటికే ఇండియన్ 2 ఎఫెక్ట్ వలన ఫ్యాన్స్ లో డౌట్స్ క్రియేట్ అవుతున్నాయి. ఇక బాక్సాఫీస్ వద్ద పోటీ ఎక్కువైతే కలెక్షన్స్ పరంగా ఇంపాక్ట్ చూపే ప్రమాదం ఉంది.

## అందానికే మరో అందం....






## రూ. 15లకే ఆ మ్యాచ్ టికెట్లు.. బంఫర్ ఆఫర్ ప్రకటించిన పీసీబీ.. అసలు విషయం తెలిస్తే పాపం అనాల్సిందే..

ఆగస్టు 21 నుంచి పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. స్వదేశంలో జరిగే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులు లేకపోవడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆందోళన చెందుతోంది.ఎందుకంటే గత ఏడాది కాలంగా పాకిస్థాన్ ఆటగాళ్ల మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు ఆశించిన స్థాయిలో రావడం లేదు. అందుకే ఇప్పుడు టెస్ట్ మ్యాచ్‌ల టిక్కెట్ ధరను తగ్గించింది. ఆశ్చర్యకరంగా అది కూడా కేవలం రూ.15లకే టిక్కెట్లు ఇవ్వడం గమనార్హం.కరాచీ వేదికగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగనున్న టెస్టు మ్యాచ్ టిక్కెట్ ధరను ప్రకటించారు. ఇక్కడ సాధారణ టిక్కెట్ ధర రూ.15 మాత్రమే.2024 పాకిస్తాన్ సూపర్ లీగ్ (ఖూఒ) సమయంలో, స్టేడియంలలో ప్రేక్షకుల కొరత స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా ఎలిమినేటర్ లేదా ఫైనల్ మ్యాచ్‌లను చూసేందుకు అభిమానులు ఆశించిన స్థాయిలో రాలేదు. ఆసియా కప్‌లో కూడా ఖాళీ స్టేడియాలు కనిపించాయి.ఇక టెస్టు మ్యాచ్‌లకు ప్రేక్షకుల నుంచి ఆదరణ ఉండదని పీసీబీ ఆందోళన చెందుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు టిక్కెట్లను 50 పీకేఆర్ (భారత కరెన్సీలో రూ. 15లు)కి విక్రయించాలని నిర్ణయించింది.ఈ మ్యాచ్‌ల కోసం ఐదు రోజుల టిక్కెట్లను కొనుగోలు చేసే వారికి ప్రత్యేక తగ్గింపును కూడా ప్రకటించింది. దీని ప్రకారం, వారు పూర్తి ఐదు రోజులు క్రికెట్ చూడాలనుకుంటే, వారికి కేవలం రూ. 72 (పీకేఆర్ 215)కే పాస్‌ను అందిస్తున్నారు.దీని ద్వారా టెస్టు క్రికెట్‌కు ప్రేక్షకులను రప్పించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్లాన్ చేసింది. దీని ప్రకారం బంగ్లాదేశ్-పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే టెస్టు మ్యాచ్ సందర్భంగా స్టేడియం కిక్కిరిసిపోతుందో లేదో చూడాలి.పాకిస్థాన్ టెస్టు జట్టు: షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), అమీర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, కమ్రాన్ గులాం, ఖుర్రం షాజాద్, మీర్ హమ్జా, మహ్మద్ అలీ, మహ్మద్ హురైరా, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), నసీమ్ షా, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, సర్ఫరాజ్ అహ్మద్ (వికెట్ కీపర్), షాహీన్ అఫ్రిది.బంగ్లాదేశ్ టెస్ట్ జట్టు: నజ్ముల్ హ్సేన్ శాంటో (కెప్టెన్), మహ్మద్ హసన్ జాయ్, జకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిటన్ కుమార్ దాస్, మెహదీ హసన్ మిరాజ్, తైజుల్ ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రానా, షోరీఫుల్ ఇస్లాం , హసన్ మహమూద్, హసన్ తస్కిన్ అహ్మద్, సయ్యద్ ఖలీద్ అహ్మద్.



## 38 ఏళ్ల తర్వాత వన్డేల్లో చెత్త రికార్డ్ నమోదు చేసిన భారత బ్యాటర్లు.. అదేంటో తెలుసా?

భారత జట్టు ఇటీవల శ్రీలంక పర్యటనలో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను ఆడుతున్నట్లు కనిపించింది. దీంతో ఈ సిరీస్‌లో టీమిండియా 2-0 తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.ఇప్పుడు ఈ ఏడాది టీమ్ ఇండియా ఎలాంటి వన్డే మ్యాచ్ ఆడదు. అదే సమయంలో 2024లో వన్డే క్రికెట్‌లో భారత జట్టు బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనిపించింది. దీంతో 38 ఏళ్ల రికార్డు కూడా బద్దలైంది.ఎందుకంటే ఈ ఏడాది వన్డే క్రికెట్‌లో ఏ భారత బ్యాట్స్‌మెన్ ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. చివరిసారిగా మహమ్మద్ అజారుద్దీన్ కెప్టెన్సీలో కనిపించింది. ఏడాదిలో ఏ భారత బ్యాట్స్‌మెన్ వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేయలేకపోయాడు.టీ20 క్రికెట్‌లో ఈ ఏడాది టీమిండియా ఆటతీరు అద్భుతంగా ఉంది. దీని కారణంగా రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత జట్టు 2024 ౨20 ప్రపంచ కప్ టైటిల్‌ను కూడా గెలుచుకుంది. కానీ, వన్డే క్రికెట్‌లో భారత బ్యాట్స్‌మెన్ మెరుపు కనిపించలేదు. దీని కారణంగా 2024లో ఏ భారత బ్యాట్స్‌మెన్ వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేయలేకపోయాడు. 38 ఏళ్ల తర్వాత ఈ ఏడాది వన్డే క్రికెట్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్ ఒక్క సెంచరీ కూడా చేయకపోవడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు, ప్రతి సంవత్సరం ఏదో ఒక బ్యాట్స్‌మెన్ వన్డే మ్యాచ్‌లలో సెంచరీ చేయడం జరిగింది.1985లో టీమ్ ఇండియాతో చివరిసారి ఇలా జరిగింది. 1985లో కూడా వన్డే క్రికెట్‌లో ఏ భారత బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేకపోయాడు. 1985లో భారత జట్టు కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ అత్యధిక ఇన్నింగ్స్‌లో 93 పరుగులు చేశాడు.ఈసారి 2024లో వన్డే క్రికెట్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే మ్యాచ్‌లో అతిపెద్ద ఇన్నింగ్స్‌ను నమోదు చేశాడు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ 65 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.